- మామ హత్యకు కోడలు రూ.కోటి సుపారి
- ఒడిశా సీఎంగా చరణ్ మాఝీ ప్రమాణ స్వీకారం
- ఇంటి పునాదులే బ్యాటరీలు - కాంక్రీట్‌లో కరెంట్
- నీట్ పిటిషన్లపై నేడు సుప్రీంకోర్టు విచారణ
- శరీర ఉష్ణోగ్రత పెరిగితే గుండెకు హాని

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



గురువారం THURSDAY 13.6.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 350 ‖ వెల (Price) రూ.6.50 | సప్తమి


గురువారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-51. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: సప్తమి రాత్రి 9-33 వరకు. నక్షత్రం: పూర్వఫల్గుణి తెల్లవారుజామున 5-08 వరకు. వర్జ్యం: ఉదయం 11-11 నుంచి పగలు 12-59 వరకు. రాహుకాలం: పగలు 1-54 నుంచి పగలు 3-33 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-04 నుంచి ఉదయం 10-57 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-20 నుంచి సాయంత్రం 4-12 వరకు. అమృతకాలం: రాత్రి 9-57 నుంచి రాత్రి 11-45 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




ఖమ్మం జిల్లా గ్రంథాలయంలో సౌకర్యాలు కల్పించాలంటూ నిరుద్యోగులు బుధవారం రోడ్డెక్కారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు తామంతా గ్రంథాలయానికి వస్తే.. కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదంటూ బస్ డిపో రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. మౌలిక సదుపాయాలు కల్పించాలంటూ ప్లకార్డులతో నినాదాలు చేశారు.

# రిక్రూట్‌మెంట్‌లో రహస్యం!

## జీఆర్‌ఎల్ పై గోప్యత ఎందుకు?.. 3 నెలలైనా ప్రకటించకపోవడంపై అనుమానాలు

- నియామకాలు పూర్తయ్యాకే ఇస్తామంటున్న ట్రిబ్
- అభ్యర్థుల ఆర్టీఐ దరఖాస్తులకూ అదే సమాధానం
- అభ్యర్థులను సొసైటీలకు అలాట్ చేసి 3 నెలలు
- ఇప్పటికీ వెల్లడించని డీఎల్ పోస్టుల పేపర్-2, జేఎల్, పీజీటీ 3, టీజీటీ పేపర్, డెమో మార్కులు
- పెండింగ్‌లోనే దివ్యాంగుల కోటా ఎంపిక జాబితా
- గురుకుల నియామకాలపై అభ్యర్థుల ఆందోళన
- అనుమానాలకు తావిస్తున్న రిక్రూట్‌మెంట్ తీరు

హైదరాబాద్, జూన్ 12 (నమస్తే తెలంగాణ): ట్రిబ్ నిర్లక్ష్యం, ప్రభుత్వ అలసత్వం వెరసి గురుకుల అభ్యర్థుల పరిస్థితి అయోమయంగా మారింది. ఎవరికి చెప్పుకోవాలో? ఎక్కడ తమ గోడు వెళ్లబోసుకోవాలో తెలియక సతమతం అవుతున్నారు. అసలు ఎందుకు ఉద్యోగానికి ఎంపిక కాలేదో తెలియని స్థితి నెలకొన్నది. దీనికంతటికీ రాత పరీక్ష నిర్వహించిన తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ట్రిబ్) ఇప్పటివరకు జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ (జీఆర్‌ఎల్)ను ప్రకటించకపోవడమే ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. దీంతో అభ్యర్థులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ గురుకులాల్లో 9 క్యాటగిరీల్లో మొత్తంగా 9,210 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీచేసిన ట్రిబ్.. వీటిలో 8,708 పోస్టులకు ఫలితాలను ప్రకటించింది. 8304 పోస్టులను భర్తీ చేసింది. ఎంపికైన అభ్యర్థులను ఆయా సొసైటీలకు అలాట్ చేస్తూ నియామక పత్రాలను అందజేసింది. ఇది జరిగి మూడు నెలలు దాటినా జీఆర్‌ఎల్‌ను మాత్రం వెల్లడించలేదు. ఈ దశలో › 3వ పేజీలో





టెట్ ఫలితాలు విడుదల చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

# టెట్ ఫలితాలు విడుదల

## పేపర్-1లో 67.13 శాతం, పేపర్-2లో 34.18% క్వాలిఫై

**అర్హులకు ఒకసారి డీఎస్సీకి ఉచిత దరఖాస్తు**

**అనర్హులకు ఉచితంగా డిసెంబర్ టెట్ అప్లికేషన్**

**అర్హత సాధించని 15 వేల మంది టీచర్లు**

హైదరాబాద్, జూన్ 12 (నమస్తే తెలంగాణ) : ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో ఈ ఫలితాలను విడుదల చేశారు. టెట్ పేపర్ -1లో 57,725 (67.13%), పేపర్ -2లో 51,443 (34.18%) మంది అభ్యర్థులు అర్హత సాధించారు. పేపర్-1కు 85,996 మంది, పేపర్-2 పరీక్షకు 1,50,491 మంది అభ్యర్థులు హాజరయ్యారు. నిరుడు › 3వ పేజీలో

# ఉద్యోగ బదిలీల్లో కొత్త ఆప్షన్

**'లోకల్ స్టేటస్' ఆప్షన్ ఇవ్వాలని నిర్ణయం** › 3

**14 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు**

**317 జీవోపై క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయం**

# ఏపీ ముఖ్యమంత్రిగా బాబు ప్రమాణం

## 25 మందితో మంత్రివర్గం ఏర్పాటు

## మంత్రుల్లో 17 మంది కొత్తవారికి చోటు



ఏపీ సీఎంగా ప్రమాణం చేసిన చంద్రబాబు నాయుడును ఆలింగనం చేసుకొని అభినందిస్తున్న ప్రధాని మోదీ

జనసేన నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి ఒకరికి స్థానం

కార్యక్రమానికి హాజరైన ప్రధాని, కేంద్ర మంత్రులు

నేడు సీఎంగా బాధ్యతలు చేపట్టనున్న చంద్రబాబు

హైదరాబాద్, జూన్ 12 (నమస్తే తెలంగాణ): ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో బుధవారం జరిగిన కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ చంద్రబాబుతో ప్రమాణం చేయించారు. చంద్రబాబుతోపాటు జనసేన పార్టీ నాయకుడు పవన్ కల్యాణ్, లోకేశ్ సహా మొత్తం 25 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారు. కార్యక్రమానికి › 8వ పేజీలో

## తమిళిసైకి అమిత్ షా మందలింపు!

చంద్రబాబు ప్రమాణ స్వీకారంలో పిలిచి కోప్పడిన బీజేపీ అగ్ర నేత › 7

అన్నామలైతో విభేదాలే కారణం!



అక్టోబర్ 21-27 వరకు

## గ్రూప్-1 మెయిన్

పూర్తి షెడ్యూల్ విడుదల › 3



## కౌలు రైతు ఆత్మహత్య

కాలం కలిసిరాక.. అప్పులు తీర్చలేక › 12

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదం

హైదరాబాద్-అయోధ్య

## విమానం రద్దు

డిమాండ్ లేకపోవడంతో నిలిపివేసిన స్పైస్‌జెట్ › 11


'దోస్త్' సెల్ఫ్ రిపోర్టింగ్

## గడువు పొడిగింపు

విద్యామండలి చైర్మన్ వెల్లడి › 3

## రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిన నైరుతి

మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం › 3




కువైట్‌లోని మంగఫ్ సిటీలో ఎన్‌బీటీసీకి చెందిన భవనంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఎగిసిపడుతున్న అగ్నికీలలు

## కువైట్‌లో భారీ అగ్ని ప్రమాదం

41 మంది భారత వలస కార్మికుల దుర్మరణం

కిక్కిరిసిన భవనంలో ప్రాణాలు తీసిన పొగ › 7

# ప్రయాణికులపైనే 'టోల్' భారం

టోల్ రేట్లు పెరగడంతో సెస్సు పెంచేసిన టీజీఎస్ ఆర్టీసీ

టోల్ రూట్లలో ఒక్కో టికెట్‌పై రూ.3 చొప్పున వసూలు





హైదరాబాద్, జూన్ 12 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఆర్టీసీ బస్సు చార్జీల్లో టోల్ సెస్సు మరోసారి పెరిగింది. ఒక్కో టికెట్‌పై రూ.3 చొప్పున పెరిగిన టోల్ చార్జీలు ఇటీవలే అమల్లోకి వచ్చాయి. ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రూ.10గా ఉన్న చార్జీని రూ.13 చొప్పున వసూలు చేస్తుండగా, డీలక్స్, సూపర్‌లగ్జరీ, రాజధాని, గరుడ, వజ్ర, బస్సుల్లో రూ.13 నుంచి రూ.16, గరుడ ప్లస్ బస్సుల్లో రూ.14 నుంచి రూ.17, నాన్ ఏసీ స్లీపర్, హైబ్రీడ్ స్లీపర్ బస్సుల్లో రూ.15 నుంచి రూ.18, ఏసీ స్లీపర్ బస్సుల్లో రూ.20 నుంచి రూ.23 చొప్పున టోల్ సెస్‌ను వసూలు చేస్తున్నారు. హైవేలపై ఈ నెల 2 నుంచి › 12వ పేజీలో



## చెరువు కట్టనూ కూలగొట్టి!

బంకమట్టి అక్రమ తరలింపు

పొలాల పేరుతో మట్టి అక్రమ దందా

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రోజుకు రూ. లక్షల్లో అక్రమార్జన

పట్టించుకోని జిల్లా అధికారులు › 12

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మట్టి మాఫియా విజృంభిస్తున్నది. చెరువులు, కుంటల్లో నుంచి మట్టిని అక్రమంగా తోడేస్తున్నారు. కొందరు రాత్రివేళ.. మరికొందరు పట్టపగలే అధికారులు, నాయకుల కనుసన్నల్లో యథేచ్ఛగా మట్టిని తోడేసి అమ్ముకుంటున్నారు. పంట పొలాల్లో మట్టి పోసుకోవడం కోసం కొందరు అనుమతులు తీసుకోగా.. ఎలాంటి అనుమతులు లేకుండా మరికొందరు మట్టిని ప్రైవేటు వెంచర్లకు విక్రయిస్తున్నారు. భూపాలపల్లి మండలంలో సాగుతున్న ఈ అక్రమ దందా ఇటు రెవెన్యూ, అటు ఐబీ అధికారులకు సవాల్ విసురుతున్నది.

# పింఛన్ పెంపు ఏమాయె?

## వంద రోజుల్లోనే ఇస్తామన్న కాంగ్రెస్.. ఆరు నెలలైనా ఊసెత్తని సర్కారు

ఆశగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులు

పాత పద్ధతిలోనే ఇచ్చేందుకు యత్నాలు

అటకెక్కిన కొత్త పింఛన్ దరఖాస్తులు

44 లక్షల మందికిపైగా లబ్ధిదారులు

దివ్యాంగులు దాదాపు 5 లక్షల మంది

'రెండువేల రూపాయలు ఉన్న పింఛన్‌ను నాలుగువేలకు పెంచి ఇస్తం' అని ఆశపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు, అమలుపై ఎలాంటి శ్రద్ధ పెట్టినట్టు కనిపించడం లేదు.

వందరోజుల్లోనే హామీని అమలు చేస్తామని చెప్పి ఆరు నెలలు గడుస్తున్నా ఊసెత్తడం లేదు. ఎప్పుడెప్పుడు పెరిగిన పింఛను అందుకుందామా? అని లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తుంటే పాతపద్ధతిలోనే పైసలు వేసి 'చెయ్యి'చ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్టు తెలుస్తున్నది.



హైదరాబాద్, జూన్ 12 (నమస్తే తెలంగాణ) : ఆరు గ్యారెంటీల్లో భాగంగా రూ.2 వేల పింఛన్‌ను రూ.4వేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టోలో ప్రకటించింది. రూ.4వేలు ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను రూ.6వేలకు పెంచుతామని చెప్పింది. ఈ హామీలను 100 రోజుల్లోనే నెరవేరుస్తామని చెప్పి ఇప్పటికి 180 రోజులైంది. రాష్ట్రంలో అన్ని రకాల పింఛన్ల లబ్ధిదారులు మొత్తం 44లక్షల మంది ఉన్నారు. వీరంతా పెరిగిన పింఛన్ ఎప్పుడు అందుతుందా? అని ఎదురుచూస్తున్నారు. వీరిలో దాదాపుగా › 3వ పేజీలో

# విత్తనాల్లేవ్

- పాలెం పరిశోధన కేంద్రంలో నో స్టాక్
- పక్షం రోజులుగా బోర్డు పెట్టిన నిర్వాహకులు
- వనపర్తి సీడ్స్ కర్మాగారంలో విత్తనాలు ఫుల్
- విస్తారంగా వర్షాలు .. రైతన్నల అగచాట్లు
- విత్తనాల కోసం 70 కిలోమీటర్ల ప్రయాణం
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

రుతుపవనాలు రాష్ట్రమంతా విస్తరించడంతో అంతటా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఇప్పటికే దుక్కి దున్నిన రైతన్న సంబురంగా సాగుకు సమాయత్తమవుతుండగా.. అధికార యంత్రాంగం వారి ఉత్సాహంపై నీళ్లు చల్లుతున్నది. కర్షకులు నాణ్యమైన విత్తనాల కోసం తెలంగాణ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైపు చూస్తుండగా.. పలు కేంద్రాల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. సీజన్ మొదలుకాక ముందే విత్తనాలు అయిపోయాయని చెప్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. › 12

